

రామగిరి : సెంటినరీకాలనీలో ప్రచారం చేస్తున్న మహిళా నాయకులు



కమాన్‌పూర్ : జూలపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# భవిష్యత్ కోసం 'పుట్ట'ను గెలిపించండి

## మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ



మంథని : బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

మంథని, నవంబర్ 18: మంథని నియోజక వర్గ భవిష్యత్ కోసం ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్‌ను గెలిపించుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ కోరారు. మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ తరపున మున్సిపల్ పరిధిలోని కూచి రాజ్‌పల్లి, శ్రీరాంనగర్ ఏరియాల్లో శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా వార్డుల్లో ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెడుతూ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో, పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా అందించిన సేవలను వివరిస్తూ ఓటు వేయాలని అభ్యర్థించారు. తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఎన్నికలు రాగానే వచ్చే కాంగ్రెస్ నాయకులు మళ్లీ ఐదేండ్ల వరకు ప్రజలకు కనిపించరని చెప్పారు. 2014లో ఈ ప్రాంత ప్రజలు ఆశీర్వాదంతో పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా ఎన్నికై మంథ ని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. వ్యక్తిగతంగా చేస్తున్న సేవలను వివరించారు. నిత్యం అందుబాటులో ఆరాటపడే పుట్ట మధూకర్‌ను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు కొత్త శ్రీనివాస్, ఆరెపల్లి కుమార్, ఎస్‌కే. యాకుబ్, నక్క నాగేంద్ర, నక్క శంకర్, కుర్ర లింగయ్య, గర్రెపల్లి సత్యానారాయణ, శ్రీపతి బానయ్య, ఎంఎస్.రెడ్డి, వేల్పుల గట్టయ్య, కిషోర్, గొబ్బూరి వంశీ, బత్తుల సత్యనారాయణలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**సేవ చేసేవారికి అవకాశం ఇవ్వండి..**

మంథని రూరల్, నవంబర్ 18: నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేసే వారికే అవకా శం ఇవ్వాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్ అన్నారు. శనివారం మండ లంలోని సూరయ్యపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్తల తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ భీముని పుష్పలత వెంక టస్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ ఆకుల రాజబాపు, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, సది, అధిక సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌ను నమ్మితే గోసతప్పదని**

రామగిరి, నవంబర్ 18 : కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ఆ పార్టీకి ఓటు వేస్తే ఐదేళ్లు గోస తప్పదని బీఆర్ ఎస్, టీబీజీకేఎస్ నాయకులు అన్నారు. సెంటినరీకాలనీ జోన్ 2లో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మ్యాదరవే శారదా కుమార్, వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి భాస్కర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శంకేసి రవీందర్, మహిళ విభాగం మండలాధ్యక్షురాలు భూక్య ఆశాకుమారి, ప్రధాన కార్యదర్శి ముల్కల శారద, టీబీజీకేఎస్ ఆర్జీ – 3 ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

**బీసీ బిడ్డ పుట్ట మధును గెలిపించండి**

కమాన్‌పూర్, నవంబర్ 18: బీఆర్ఎస్ అభ్యర్థి బీసీ బిడ్డ పుట్ట మధును గెలిపించాలని కోరుతూ జూలపల్లిలో పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, కమాన్‌పూర్, జూలపల్లి సర్పంచులు నీలం సరిత, బొల్లపెల్లి శంకర్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## కన్వీనర్‌గా సత్యనారాయణరెడ్డి



రామగిరి : వినతి పత్రం ఇస్తున్న కాంట్రాక్టర్లు

మంథని, నవంబర్ 18: బీఆర్ఎస్ మంథని పట్టణ ప్రచార కమిటీ కన్వీనర్‌గా మందల సత్యనారాయణరెడ్డి నియమితులయ్యారు. మంథనిలోని రాజగృహలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ శనివారం నియామక పత్రం అందజేశారు. తనపై నమ్మకంతో ప్రచార కమిటీ కన్వీనర్‌గా నియమించిన పుట్ట మధూకర్‌కు సత్యనారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పుట్ట మధూకర్ గెలుపే లక్ష్యంగా పని చేస్తానన్నారు.

**జడ్పీ చైర్మన్‌ను కలిసిన సింగరేణి కాంట్రాక్టర్లు**

రామగిరి, నవంబర్ 18: సింగరేణి యాజమాన్యం కొత్తగా తెచ్చిన సివిల్ కాంట్రాక్ట్ మాన్యువల్–2023లో కొన్ని సవరణలు చేసేలా యాజమాన్యంతో మాట్లాడి కాంట్రాక్టర్లకు న్యాయం చేయాలని 11 ఏరియాల సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు మంథనిలో జడ్పీ చైర్మన్ పుట్ట మధును కలిసి సమస్యను విన్నవించారు. ఇటీవల హైదరాబాద్‌లో సింగరేణి సంస్థ డైరెక్టర్‌ను కలిసి కాంట్రాక్టర్లపై ఆర్థిక భారం మోపకుండా సవరణలు చేయాలని విన్నవించారు. ఇందుకు పుట్ట మధు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కనుకుల మొండయ్య, 11 ఏరియాల సివిల్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



ముస్తాబవుతున్న బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభా ప్రాంగణం

## నేడు కాటారంలో ప్రజా ఆశీర్వాద సభ

**హాజరుకానున్న ఎమ్మెల్సీ కవిత**

కాటారం, నవంబర్ 18 : మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు జరిగే బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో భారత రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొననున్నారు. మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతుగా ఎమ్మెల్సీ కవిత, పెద్దపల్లి ఎంపీ బొర్లకుంట వెంకటేశ్ నేతకానితో కలిసి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ శ్రేణులకు, ప్రజలకు దిశా నిర్దేశం చేయనున్నారు. కాగా మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో సభ ఏర్పాట్లను బీఆర్ఎస్ శ్రేణులు చురుకుగా చేపడుతుండగా భద్రతా ఏర్పాట్లను శనివారం సీఐ రంజిత్ రావు, ఎస్సై అభినవ్ పరిశీలించారు. అలాగే సభ ఏర్పాట్లను పుట్ట మధు, జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేశ్ పర్యవేక్షించారు.



మాట్లాడుతున్న ఓయూ జేఏసీ నాయకులు

## పుట్ట మధు గెలవాలని పూజలు

కాళేశ్వరం, నవంబర్ 18 : బీఆర్ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధూకర్ గెలవాలని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ వేల్పుల కుమార్, కవిటి సతీష్ కాళేశ్వరం ఆలయంలో శనివారం పూజలు చేశారు. వీరికి గ్రామ యూత్ అధ్యక్షుడు లేతకరి అనంద్ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ఆవరణలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ వల్లనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందన్నారు. మంథని అభ్యర్థి మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీధర్ బాబు ఏమీ చేయలేదన్నారు. అనంతరం కాళేశ్వరం గ్రామంలో ప్రచారం చేశారు. వారివెంట కమిటీ సభ్యులు రామంచ దేవేందర్, రమేశ్, షరీఫ్, మధు, శ్రీనివాస్‌తో పాటు మాజీ ఆలయ ధర్మకర్త ఓగేశ్, నాయకులు మహేందర్, సాయి కిరణ్, సురేశ్, శేఖర్, సతీశ్, రాజబాపు తదితరులున్నారు.

# బీఆర్ఎస్‌లో జోరుగా చేరికలు

మంథని, నవంబర్ 18: పటట్ణంలోని శ్రీరాంనగర్‌కు చెందిన 30 మంది కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ పుట్ట శైలజ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యకర్తలు బీఆర్ఎస్ గెలుపు కోసం శ్రమించాలని కోరారు.

**బీఆర్ఎస్‌లో పలువురు యువకుల చేరిక**

రామగిరి, నవంబర్ 18: మండలంలోని పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. రామగిరి మండల ఎన్నికల ఇన్‌చార్జి మద్దిపాటి శ్రీనివాస్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మంథని ప్రాంతంలో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు చేస్తున్న సేవలకు ఆకర్షితులై యూత్ ప్రెసిడెంట్ వెంకటేశ్, శ్రీకాంత్, ఉదయ్ ఆధ్వర్యంలో చేరిన యువకులు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో పోరండ్ల శ్రీకాంత్, సంపత్, కిశోర్, సుద్దాల శ్రీకాంత్, అనిల్, ఉదయ్, మధు, ప్రసాద్, వెంకటేశ్, దినేశ్, తిరుపతి, వంశీ, మనోజ్, అనపర్తి రాకేశ్, వెంకటేశ్, సురేశ్, అక్షయ్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేసి రవీందర్, రైతుబంధు అధ్యక్షుడు మాదరబోయిన కుమార్, అల్లం తిరుపతి, భాస్కర్, రామారావు, సంపత్ రెడ్డి, దేవ శ్రీనివాస్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు



మాట్లాడుతున్న బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు

## మంథని గడ్డపై బీసీ జెండా ఎగరాలి

**పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలి**

మల్హార్, నవంబర్18 : పార్టీలకతీతంగా బహుజనులు అందరూ ఏకమై మంథనిలో బీసీ బిడ్డ పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు కే యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లివెల్లి శంకర్ కోరారు. శనివారం మండలంలోని బీసీ సంఘం నాయకులతో కలిసి కొయ్యూరు ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో 95 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బహుజన వర్గాల ప్రజలు ఉన్నప్పటికీ రాజ్యాధికారం మాత్రం అనేక ఏండ్లుగా అగ్రవర్ణాలు చేతుల్లోనే ఉందన్నారు. బహుజనులు ఏకమై ఈ ఎన్నికల్లో పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఇందారపు మల్లయ్య, ఇజ్జగిరి సాకేత్, విజయగిరి సమ్మయ్య, అనిపెద్ది రాంబాబు చారి, చంద్రమౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.